epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 124 | శుక్రవారం | 04.10.2024



# సన్నరకం వడ్లకు రూ.500 బోనస్

- ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక సీరియల్ నెంబర్ ను కేటాయించాలి
- గన్నీ బ్యాగులు, టార్పలిన్లను అందుబాటులో ఉంచుకోవాలి
- సమస్యలు తెలిపేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలి
- దసరాలోగా టీచర్ల పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2



## సర్వే సరిగ్గా చేయాలి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా 3లో..
- జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్‌లో సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్



## నిందితుడికి శిక్ష పడేలా చూస్తా

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య 2లో..

General News



# సన్నాలకు రూ.500 బోనస్

- ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక సీరియల్ నెంబర్ ను కేటాయించాలి
- గన్నీ బ్యాగులు, టార్పలిన్లను అందుబాటులో ఉంచుకోవాలి
- సమస్యలు తెలిపేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలి
- దసరాలోగా టీచర్ల పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మన చౌరాస్తా :** ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, ఈసారి సన్నరకం వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వనున్నట్టు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఖరీఫ్ 2024-25 వరి ధాన్యం కొనుగోలుకి సంబంధించి, డీఎస్సీ సర్టిఫికెట్ వెరిఫికేషన్, నియామకం ఆర్డర్ల గురించి గురువారం హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, సి.ఎస్ శాంతి కుమారి, డీజీపీ ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ అధికారులతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సంబంధించి జిల్లాలో పటిష్ట కార్యాచరణ తీసుకోవాలని అన్నారు. 7 వేల పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసుకుంటున్నామని తెలిపారు. గతానికి భిన్నంగా ఈ సీజన్ నుంచి సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కౌంటర్లు , కాంటాలు ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు. కొనుగోలు కేంద్రంలో సరిపడా ప్యాడీ క్లీనింగ్ మెషిన్స్ అందుబాటులో ఉంచాలని, టోకెన్ పద్ధతి పాటించాలని, రైతులకు సరిపడా టార్పాలిన్ కవర్స్ అందుబాటులో ఉంచాలని, ఏ రోజుకు ఆ రోజు ధాన్యం నాణ్యత పరీక్షించి రికార్డులో నమోదు చేయాలని తెలిపారు. సన్నరకం, దొడ్డురకం వడ్లను గుర్తించుటకు గాను గ్రెయిన్ కాలిపర్స్ (సన్న వరి గుర్తింపు కోసం డయల్ మైక్రో మీటర్) ప్రతి కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో ఉంచుకోవాలని అధికారులని ఆదేశించినారు. సన్నరకం మరియు దొడ్డు రకం వడ్లను గుర్తించే విషయంలో ఏఈఓలు జాగ్రతగా వ్యవహరించాలని ఆదేశించినారు. అవసరమైన చోట కొత్తగా ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎలాంటి అవకతవకలు జరుగకుండా ఉంటాలంటే ఐకేపీ సెంటర్లకు సీరియల్ నెంబర్లను ఇవ్వాలని, అదే నెంబర్లను బియ్యం బస్తాల మీద వేయాలని, వీటి కోసం రెవెన్యూ సెక్రేటరీలను నియమించాలని ఆదేశించారు. గన్ని బ్యాగులు, టార్పలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని, వర్షాకాలం అయినందున వర్షం పడే అవకాశం ఉన్నందున ఐకేపీ సెంటర్లలో ధాన్యం తడవకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతులు తమ సమస్యలు తెలిపేందుకు 24 గంటల పాటు టోల్ ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. పక్క రాష్ట్రం నుంచి ధాన్యం తెచ్చి ఇక్కడ అమ్మే అవకాశం ఉన్నందున పోలీస్ అధికారులు బార్డర్ల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి చెక్ చేస్తుండాలని ఆదేశించారు. ప్రతిరోజు కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహించి తరుగు, తేమ పేరుతో రైతులను మోసం చేసేవారిపై అవసరమైతే క్రిమినల్ కేసులు పెట్టాలని సీఎం ఆదేశించారు. ఇక 11,062 టీచర్ల భర్త కోసం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి విజయవంతంగా పరీక్షలు నిర్వహించి 1:3 కింద 25,239 మందిని ఎంపిక చేసి ఫలితాలు ప్రకటించామని, ఇప్పటి వరకు 9,090 మంది అభ్యర్థులు సర్టిఫికెట్లు వెరిఫికేషన్ జరిగిందన్నారు. 2 రోజుల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, అక్టోబర్ 9 సాయంత్రం 4 గంటలకు ఎంపికైన అభ్యర్థులకు అపాయింట్మెంట్ ఆర్డర్లు జారీ చేయాలని అన్నారు. దసరా కంటే ముందు టీచర్ల నియామకం పూర్తి కావాలని, జిల్లా కలెక్టర్లు దినిని ప్రాధాన్యత అంశంగా పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.





## నిందితుడికి శిక్ష పడేలా చూస్తా

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య.

**కొమరవెల్లి, మన చౌరాస్తా :** కొమరవెల్లి మండలం గురవన్నపేట గ్రామంలో అత్యాచారం చేసిన నిందితునికి కఠిన శిక్ష పడేలా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. గురువారం ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం, జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు క్యామ మల్లేష్, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమాతో కలిసి బాలిక కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి మనో ధైర్యం కల్పించారు. కురుమ సామాజిక వర్గానికి చెందిన మైనర్ బాలిక అత్యాచార ఘటనపై ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య విచారం వ్యక్తం చేశారు. నిందితునికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. బాలికకు మెరుగైన వైద్యం అందే విధంగా చర్యలు తీసుకుంటామని, బాలిక చదువుకు వారి కుటుంబానికి అన్ని విధాల కురుమ సంఘం, ప్రభుత్వం చూసుకుంటుందని హామీ ఇచ్చారు. గ్రామంలో 15 మందిపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తి వేయాలని సిద్దిపేట సీపీని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఫెషర్డు ప్రెసిడెంట్ బూరుగడ్డ పుష్ప నగేష్, సిద్దిపేట కురుమ సంఘం అధ్యక్షుడు కూర ఎల్లయ్య, జనగామ జిల్లా అధ్యక్షులు కంచె రాములు, రాష్ట్ర నాయకులు సూర్ణ శ్రీశైలం, అందే నాని, బాబు, కందూరి ఐలయ్య, మీస సత్యనారాయణ, అందే అశోక్, అందే బీరయ్య, కొత్తూరు మాజీ జెడ్పిటిసి సత్యనారాయణ, యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ శ్రీశైలం, కొమురవెల్లి మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ విధానాలు ప్రతిఘటించండి

**చేర్యాల, మన చౌరాస్తా:** చేర్యాల మండలంలోని నాగపూరి గ్రామంలో సిపిఎం పార్టీ శాఖ మహాసభ మోకు దేవేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ గ్రామ శాఖ మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు రాళ్ల బండి శశిధర్ పాల్గొని మాట్లాడుతూ నేడు సంపద సృష్టించే కార్మిక కర్షక అనుకూల విధానాలను వీడి పెట్టుబడుదారి కార్పొరేట్ విధానాలను ప్రోత్సహించే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై సిపిఎం నిరంతరం పోరాడుతుందని అన్నారు ఈ పోరాటంలో అంతిమంగా కార్మికుల కర్షకులదే విజయమని సిపిఎం నిర్వహించే పోరాటాల్లో రైతులు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ పాలక ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించాలని అన్నారు. నాగపూరి గ్రామంలో మహిళలు యువకులు సిపిఎం నిర్వహించే పోరాటాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మహాసభలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా మోకు ఇంద్రం ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది సోషల్ మీడియా భూలక్ష్మి నర్సింగరావును ఎన్నుకోవడం జరిగింది ఈ మహాసభలో మండల కార్యదర్శి కొంగర వెంకట్ మావో మండల కమిటీ సభ్యులు గొర్రె శ్రీనివాస్ ఎన్ కనకయ్య బోయిన మల్లేశం, దండ్ల రమేష్, గంధాల బాలు, ఎస్ డి ఇస్మాయిల్, గర్నపల్లి చంద్రం, జిడల చంద్రయ్య, ముత్తగారు లక్ష్మయ్య పాల్గొన్నారు.

మన చౌరాస్తా

Local News



# సర్వే సరిగ్గా చేయాలి

- అన్నీ వివరాలు సేకరించాలి
- కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

**జనగామ, మన చౌరాస్తా :** అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించే విధంగా ప్రభుత్వం జారీ చేయనున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం జరుగుతున్న సర్వే పూర్తి స్థాయిలో పక్కాగా జరగాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంపిక చేసిన కుటుంబాల్లో 7వ తేదీ వరకు జరిగే డిజిటల్ కార్డు జారీ ప్రక్రియకి సంబంధించిన సర్వేను గురువారం జనగామ మున్సిపాలిటీ పరిధిలో ని 24వ వార్డులో అలాగే స్టేషన్‌ఘనపూర్ మండలానికి సంబందించి కన్నాయిపల్లిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే చేస్తున్న అధికారులతో మాట్లాడుతూ కుటుంబంలో ఉన్న వ్యక్తుల పేరు, జెండర్, పుట్టిన తేదీ, వయసు, కుటుంబ పెద్దతో ఉన్న సంబంధం, ఆధార్ నంబర్, అడ్రస్ తదితర వివరాలన్నీ పక్కాగా ఉండాలన్నారు. ప్రతి రోజు కనీసం 50 కుటుంబాలలో సర్వే అయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకి నిర్ణీత గడువులోగా సర్వే పూర్తి కావాలన్నారు. అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ జనగామ మండలంలోని పెద్దతండా(వై)లో జరుగుతున్న సర్వే ని, లాగే పాలకుర్తి మండలం రాఘవాపురంలో సర్వే తీరును అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుతో పాటు సంబంధిత తహసీల్దార్లు పాల్గొన్నారు.







## నూతన ఎస్సైకి సన్మానం

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా పని చేస్తున్న సతీష్ బదిలీపై వెళ్లగా నూతనంగా ఎస్సైగా ఎస్.కే హామీద్ విధులుల్లో చేరారు. కొత్తగా వచ్చిన హామీద్‌ను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.

### ఎస్సైని కలిసిన నాయకులు

బచ్చన్నపేట నూతన ఎస్సైగా వచ్చిన ఎస్.కె హామీద్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు మహాత్మా చారి, మాజీ ఎంపీటీసీ పుష్ప బాలకిషన్ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ బుచ్చిరాజ్, ప్రచ్చితి మోహన్ రెడ్డి, మహేందర్, మైనార్టీ నాయకుడు మహమ్మద్ గౌస్, వెంకట్ చారి, యూత్ కాంగ్రెస్ నాయకులు కంటెం కరుణాకర్ అవి వర్మ సంజయ్ గౌడ్ కలిసిన వారిలో ఉన్నారు.



## నేటి రైతు ధర్నాను విజయవంతం చేయాలి

**దేవరుప్పుల , మన చౌరాస్తా :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేయాలని , రైతులకు ఎలాంటి నిబంధనలు సాకుగా చూపిచవద్దు అని రైతులకు న్యాయం చేయాలని నేడు తొర్రుర్ పట్టణ కేంద్రంలో తలపెట్టిన రైతు ధర్నాను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ అన్నారు. దేవరుప్పుల మండల పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ... ముఖ్య అతిథిగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు , మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరవుతున్నారని తెలిపారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ 15వ గ్రామ శాఖ మహాసభ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం గోలకొండ బాబు అధ్యక్షతన జరిగిన సభలో కనకా రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు ప్రజా పోరాటాలు నిర్వహించాలని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలకు ఇచ్చినటువంటి ఏ ఒక్క హామీలు అమలు చేయడం లేదని పేద ప్రజలను దోచి బడ కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పజెప్తున్నాడని ప్రజల మీద ధరలు భారాలు వేస్తున్నాడని దీనికి వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు నిర్వహించాలని అన్నారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలలు గడుస్తున్న రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమయ్యాడని అన్నారు. ఇప్పటివరకు రైతు రుణమాఫీ పూర్తిగా చేయలేదని రైతు రుణమాఫీ చేసే దాంట్లో అనేక కొర్రీలు పెడుతున్నాడని రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. లేనియెడల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు భవిష్యత్తులో సిపిఎం పార్టీ పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య, రామగళ్ళ అశోక్, గ్రామ నాయకులు జేర్రిపోతుల రవి, కుడుదుల సిద్దయ్య, గోలకొండ రాజయ్య, మానుపాటి రమేష్, అముర రాజయ్య, మానుపాటి నరసింహులు, అబ్బసాని మల్లయ్య, సుంచు కిష్టయ్య, బూరెల దుర్గమ్మ బెల్లంకొండ శ్వేత పయ్యావుల శ్రీలత కడప లక్ష్మీ జేరిపోతుల ఇంద్ర, బైరగోని జయమ్మ, దొమ్మాట శ్రీలత, బాదం రేణుక, మోత్కూరు ఎల్లమ్మ, బాదం ఎల్లమ్మ, అమర పద్మ తదితరులు పాల్గొన్నారు.



## ఈగల్స్ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో

బచ్చన్నపేట మండల కేంద్రంలో ఈగల్స్ బాయ్స్ ఆధ్వర్యంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను ఘనంగా ప్రాంభమయ్యాయి. మొదటి రోజు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బాల త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు ఘనంగా పూజలు అందుకున్నారు. ఈ గర్ల్స్ బాయ్స్ యూత్ అసోసియేషన్ వారు ఐదు సంవత్సరాలుగా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.



## బాలా త్రిపుర సుందరిగా అమ్మవారు

**బచ్చన్నపేట, మనచౌరస్తా :** వీఎస్ఆర్ నగర్‌లో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. వీఎస్ఆర్ నగర్ దుర్గామాత ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఈ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉదయం విఘ్నేశ్వర పూజ, స్వస్తివాచనం, రుత్విగ్వరణంతో దుర్గామాత దేవీ నవరాత్రి ఉత్సవాలను ఆలయ అర్చకులు వైభవంగా ప్రారంభించారు. తొలిరోజు పూజల్లో భారి సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు బాలా త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు పూజలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో వెంకట్రాం దిలీప్, గౌడుగు సంపత్, జంగ సాయి, గోడుగు కరుణాకర్, గౌడుగు సాయికుమార్, రెడ్డం వివేక్, ఆలేటి పండు, కాసర్ల ముకేష్, జంగ ప్రశాంత్, గోడుగు కార్తక్, పసుల కార్తిక్, గౌడుగు విజయ్, జంగ స్వామి, జంగ నరేష్, గోడుగు సాయి, రెడ్డం యశ్వంత్, జంగ భరత్, సానాది జయంత్, ఆలేటి కార్తిక్, జంగ నరేష్, గోడుగు నవీన్, పుట్ట సురేష్, పుట్ట రవి, పుట్ట మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## గోపాలనగర్‌లో..

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండలం గోపాలనగర్ హనుమాన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు బాల త్రిపుర సుందరీ దేవి అవతారంలో ఘనంగా పూజలు నిర్వహిచారు. అలాగే బచ్చన్నపేట మండల కేంద్రంలో హైస్కూల్ ముందు హిందూవాహిని యూత్ ఆద్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.



WANTED విలేకరులు కావలెను




'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812

# స్టైలిష్ సమంత

**మన చౌరాస్తా, సినిమా :** చాలా కాలం తర్వాత ఇప్పుడిప్పుడే మరోసారి అడియన్స్ ముందుకు వస్తుంది హీరోయిన్ సమంత. అటు సోషల్ మీడియాలో వరుస ఫోటోషూట్స్ షేర్ చేస్తున్న సామ్.. ఇటీవలే సిటాడెల్ వెబ్ సిరీస్ టీమ్ మెంబర్స్‌తో సందడి చేసింది. సిటాడెల్ వెబ్ సిరీస్ ప్రమోషన్లలో భాగంగా గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రాతో కలిసి ఫొటోలకు ఫోజులిచ్చింది. అలాగే తాజాగా సినీరంగంలో హీరోయిన్స్ ప్రతిష్టాత్మకంగా భావించే ఉమెన్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ అందుకుంది. ఈ శుక్రవారం దుబాయ్ వేదికగా జరిగిన ఐఫా 2024 వేడుకల్లో ఈ పురస్కారాన్ని అందుకుంది సామ్. దీంతో ఆమెకు బాలీవుడ్, టాలీవుడ్ స్టార్స్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ క్రమంలోనే గత నాలుగు రోజులుగా స్టైలీష్ లుక్స్ లో వరుస ఫొటోషూట్స్ చేస్తూ ఫాలోవర్లను ఆకట్టుకుంటుంది సామ్. ఈవెంట్స్, పార్టీలలో తన స్టైల్‌తో అందరిని ఆశ్చర్యపరుస్తుంది. ఇటీవలే ఓ ఈవెంట్‌లో సమంత తన సన్నిహితురాలు క్రేషా బజాజ్ రూపొందించిన అద్భుతమైన పాస్టెల్ గ్రీన్ కో-ఆర్డ్ సెట్‌తో అభిమానులను అలరించింది. గ్రీన్ స్టైలీష్ డ్రెస్సుకు తగినట్లుగా బంగారు చెవిపోగులను ధరించి మరింత స్పెషల్ అట్రాక్షన్ అయ్యింది. ఇక తన లుక్ కు తగినట్లుగా విలాసవంతమైన బల్గారీ సర్పెంటీ వాచ్ ధరించింది. ఈ వాచ్ సామ్ లుక్ ను మరింత అందంగా మార్చేశాయి. దీంతో ఆ వాచ్ ధర గురించి తెలుసుకోవడానికి నెట్టింట సెర్చింగ్ స్టార్ట్ చేశారు ఫ్యాన్స్. నివేదికల ప్రకారం సమంత ధరించిన లగ్జరీ బల్గారీ వాచ్ ధర రూ.45.5 లక్షలు అని తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. సామ్ ఇటీవలే లండన్‌లోని సిటాడెల్ వరల్డ్ పార్టీకి హాజరయ్యారు. అక్కడ ఆమె మరోసారి అందరి లుక్ ను తనవైపు తిప్పకుంది. ఈసారి క్రేషా బజాజ్ రూపొందించిన అధునాతన నేవీ-బ్లూ డ్రెస్ లో కనిపించింది. కొన్నాళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సామ్.. సినిమాలు తగ్గించింది. నిత్యం యోగా, మెడిటేషన్ చేస్తూ తన ఫాలోవర్లకు సైతం ఆరోగ్య సూచనలు ఇస్తుంది.

